Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 279 | హైదరాబాద్ | శనివారం 22 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కాంగ్రెస్‌లో ఆగస్టు సంక్షోభం

## రేవంత్‌కు వర్గ పోరు.. సొంత పార్టీలోనే లకలుకలు

- రాజగోపాల్ రెడ్డి రహస్య మీటింగ్
- కొండాకు వ్యతిరేకం గా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- వేడెక్కిన రాజకీయం.. సీఎం అమెరికా పర్యటన రద్దు
- దుబాయ్ నుంచి వెనుకకు...

తెలంగాణ ఆవిర్భావం తరువాత సొంత కష్టంతో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకువచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి సొంత పార్టీ నుంచి వ్యతిరేకత ఎదురవుతున్నాదా? పార్టీ నేతలు, ఎమ్మెల్యేల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొంటున్నారా అంటే పరిస్థితులు అవినని అంటున్నాయి.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్ )

దరిమిలా రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా వర్గపోరు భగ్గుమన్న వేళ, రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన విదేశీ పర్యటన షెడ్యూల్‌ను కుదించుకుని హుటాహుటిన హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణ మవుతుండటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు, ముఖ్యంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్వహించినట్లుగా ప్రచారంలో ఉన్న ఒక రహస్య సమావేశం ఒక్కసారిగా రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ఈ రహస్య

-2వ పేజీలో





# ప్రతి రూపాయి రైతుల ఖాతాలోకే

## రూ.5వేల కోట్ల సీఎం లక్ష్యం నెరవేరాలి

- భూసేకరణ, ఆర్అండ్ఆర్ పరిహారం చెల్లింపులో మిషన్ మోడ్
- ఒకటిరెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ
- కలెక్టర్లకు ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాతీర్పు)

ప్రభుత్వం విడుదల చేసిన పరిహారం ప్రతి పైసా భూమి కోల్పోయిన రైతు, నిర్వాసిత కుటుంబం ఖాతాలోకే చేరాలని.. సకాలంలో అందకపోతే నిధులు మంజూరు

-2వ పేజీలో



# త్వరలో హోర్ముజ్‌పై పూర్తి నియంత్రణ

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

### హెచ్చరికలకు భయపడేదే లేదు: ఇరాన్

వాషింగ్టన్, ఆగస్టు 21:

త్వరలో హోర్ముజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ సాధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సైనిక దళానికి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వారి ఆయుధ సంపత్తి నిండు కొచ్చిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్‌ను అణ్వాయుధాలు అభివృద్ధి చేసుకోనీయబోమని ట్రంప్ స్పష్టం చేశారు. తాజాగా ట్రంప్ ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడు తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, సైనికులకు వేతనాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. కొత్త ఒప్పందాలపై చర్చలు జరపడం కష్టంగా మారిందని, చాలామంది అగ్రనాయకులు ఇప్పుడు జీవించి లేరన్నారు. ఆ దేశంలో ఎవరు సంపూర్ణమైన

-2వ పేజీలో



# సీఎం టూర్‌కు కేంద్రం నో

## ఆయన అమెరికా పర్యటన షెడ్యూల్ నిబంధనలకు అనుగుణంగా లేదన్న విదేశాంగ శాఖ

- రాజకీయ కారణాలతో అనుమతిని నిరాకరిస్తున్నట్లు వెల్లడి
- ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్‌తో సీఎం ముఖాముఖి ఉన్నందునే యూఎస్ టూర్‌కు నిరాకరణ!
- యూకే పర్యటనకు మాత్రం అనుమతించినట్లు ప్రకటన
- కేంద్రం నిర్ణయంపై సీఎం విస్మయం..
- ప్రపంచంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకురావడమే తన పర్యటన ఉద్దేశమని వెల్లడి
- అధికారుల బృందం యథావిధిగా అమెరికా వెళ్లాలని రేవంత్ ఆదేశం
- లండన్ నుంచి రేపు హైదరాబాద్‌కు సీఎం తిరిగి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (ప్రజాతీర్పు)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం నో చెప్పింది. రాజకీయ కారణాలతో అనుమతిని నిరాకరిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఆయన పర్యటన నిబంధనలకు అనుగుణంగా లేదని విదేశాంగ శాఖ వెల్లడించింది. అమెరికా, యూకే పర్యటనలకు విధివిధానాలు, ప్రొటోకాల్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 16న కేంద్రం అనుమతి కోరారు. అయితే యూకే పర్యటనకు అనుమతిచ్చిన విదేశాంగశాఖ.. అమెరికా పర్యటనకు మాత్రం నిరాకరించింది. 'ముఖ్యమంత్రులు లేదా ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనల కోసం రాజకీయ అనుమతులు ఇచ్చేందుకు విదేశాంగ శాఖ ఆయా పర్యటనలను ఎప్పటికప్పుడు మదింపు చేస్తుంది. అలాంటి వారి విదేశీ పర్యటనలు ఆయా రాజ్యాంగబద్ధ పదవులకు, పర్యటన ఉద్దేశాలకు అనుగుణంగా ఉండాలి. కానీ తెలంగాణ సీఎం అమెరికా పర్యటన అందుకు అనుగుణంగా లేదు. అందుకే సీఎం పర్యటనకు అనుమతి ఇవ్వలేదు. అయితే సీఎం యూకే పర్యటనకు మాత్రం అనుమతి

-2వ పేజీలో



# అదనపు ఫీజు రీఫండ్ చేయాలి

## మెడికల్ విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటం

### సీఎం విదేశీ పర్యటన అనుమతిపై రాద్ధాంతం వద్దు బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాతీర్పు)

ప్రైవేట్ మెడికల్ కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేసిన ఫీజులను

-2వ పేజీలో



# ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

## పెల్లెట్ గన్ బాధితులు ఫిర్యాదు ఇస్తే తీసుకోరా?

- న్యాయమంటే అమిత్‌షాకు భయమెందుకు?
- పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ధర్నా
- పెల్లెట్ గాయాలైన సాహిల్‌తో కలిసి నేరుగా స్టేషన్‌కు.. ధర్నాలో పాల్గొన్న ప్రియాంకగాంధీ, కాంగ్రెస్ శ్రేణులు
- ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (ప్రజాతీర్పు)

సీజేపీ (కాక్రోచ్ జన తా పార్టీ) ఆధ్వర్యంలో జూలై 20న జరిగిన నిరసనలో పెల్లెట్ గాయాలకు గురైన యువకుడి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయా లని శుక్రవారం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్‌లో

-2వ పేజీలో

# హైదరాబాద్‌లో ఆక్స్‌ఫర్డ్ రీసెర్చ్ సెంటర్లు

## ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు కూడా.. యూనివర్సిటీ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి సూచన

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాతీర్పు)



ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు, స్పెషలైజ్డ్ రీసెర్చ్ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణను అంతర్జాతీయ విద్య, పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన తెలంగాణ రైజింగ్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం బ్రిటన్‌లోని 900 ఏళ్ల చరిత్రగల ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా బ్లావత్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్ ప్రొఫెసర్ మాయా తుడోర్, బాలియోల్ కాలేజీ ప్రొఫెసర్ ఫైసల్ దేవ్‌జీలతో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. హైదరాబాద్‌ను

-2వ పేజీలో

# నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

## రోడ్లు, సెల్ టవర్, నీటి వసతులు, పాఠశాల, ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, అడ్లూరి..



(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 21

జగిత్యాల జిల్లా నూకపల్లి 2బీహెచ్‌కే గృహ సముదాయంలో నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా నూకపల్లి 2బీహెచ్‌కే గృహ సముదాయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల, ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎం.డి. గౌతమ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లతో కలిసి మంత్రులు పరిశీలించారు.


మిషన్ భగీరథ ట్యాంక్ పైనుంచి నూకపల్లి గృహ సముదాయాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-2వ పేజీలో

# సీఎం టూర్‌కు కేంద్రం నో

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చాం'అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్ధీర్ జైశ్వాల్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గతంలో ఢిల్లీ సీఎంగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన మమతా బెనర్జీ విదేశీ పర్యటనలకు సైతం విదేశాంగ శాఖ రాజకీయ అనుమతులు నిరాకరించడం గమనార్హం. కేంద్రం రాజకీయ అనుమతుల నిరాకరణ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. అయితే తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందాన్ని అమెరికా వెళ్లాలని.. ఇది వరకే అక్కడి సంస్థలతో సంప్రదింపులు జరిపినందున హార్వర్డ్ విశ్వవిద్యాలయం, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ), నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ వంటి సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకోవాలని సీఎం ఆదేశించారు. ఆయన మాత్రం ఈ నెల 23న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) ఏర్పాటు చేయనున్న ముఖాముఖి కార్యక్రమాన్ని షెడ్యూల్‌లో చేర్చడం వల్లే ఆయన పర్యటనకు కేంద్రం అనుమతించలేదని సమాచారం. తెలంగాణ అభివృద్ధి, విద్యారంగ పురోగతికి, వికసిత్ భారత్ నిర్మాణానికి తోడ్పడే తన అమెరికా పర్యటనకు రాజకీయ కారణాలతో కేంద్రం అనుమతి నిరాకరించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్రం నిర్ణయాన్ని గౌరవిస్తూ లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. 'ఈ పర్యటన ఉద్దేశం ఒక్కటే. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా ప్రపంచంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలను భారత్‌కు, తెలంగాణకు, హైదరాబాద్‌కు తీసుకురావడం. అత్యుత్తమ ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలను, ప్రపంచంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ



పొందాలన్న మన యువత ఆకాంక్షలకు ఇవి సమాధానంగా నిలిచేవి. దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు విషయంలో అందరూ రాజకీయాలు, ఎన్నికలకు అతీతంగా ఆలోచించాలని నేను ఎప్పుడూ విశ్వసిస్తాను'అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

'హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హెచ్‌సీయూ, జేఎన్‌టీయూ తదితర విశ్వవిద్యాలయాల ఏర్పాటు హైదరాబాద్‌ను అత్యుత్తమ మానవ వనరుల కేంద్రంగా మార్చింది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్... ప్రపంచానికి నాయకత్వం వహించగలమని నిరూపించింది. అక్కడి నుంచి ప్రపంచంలోని గొప్ప టెక్ నాయకుల్లో కొందరు రూపుదిద్దుకున్నారు. ఐఐటీ, ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ వంటి సంస్థల ఏర్పాటుతో హైదరాబాద్ అగ్రశ్రేణి సంస్థలు, వాటి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఆకర్షించగలిగింది. ఇప్పుడు ప్రపంచంలోని ప్రఖ్యాత విద్య, నైపుణ్య సంస్థలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చి 21వ శతాబ్దపు మన ప్రగతి ప్రయాణానికి శక్తినిస్తాం. హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నది నా సంకల్పం, ప్రయత్నం. ఒక సాధారణ భారతీయుడు హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ లేదా ఎంఐటీ, ఎల్‌బీఎస్, ఎల్ఎస్ఈ వంటి ప్రపంచస్థాయి సంస్థల నుంచి విద్య, సర్టిఫికేషన్ పొందగలగాలి. ఎందుకంటే చాలా మంది నాయకులు తమ పిల్లలను విదేశాలకు పంపాలని కోరుకున్నారు. కానీ నేను ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను భారత్‌కు తీసుకురావాలని అభిలషిస్తున్నాను'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వివరించారు.

# ప్రతి రూపాయి రైతుల ఖాతాలోకే

(మొదటి పేజీ తరువాయి)



చేసిన లక్ష్య మే నెరవేరదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్ల పీడీ ఖాతాల్లో నిధులు ఉండటం వల్ల ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి అడ్డం కిగా మారిన భూసేకరణ, పునరావాసం-పునర్నిర్మాణం (ఆర్అండ్ఆర్), అటవీ అనుమతులు తదితర సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిం చేందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజ నీర్లు, ఉన్నతాధికారులతో మంత్రి అత్యవసర వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అవసరమైన ప త్రాలు, లబ్ధిదారుల వివరాలు పూర్తిగా ఉన్న చోట ఒకటిరెండు రోజుల్లోనే రైతులు, నిర్వాసితుల ఖా తాల్లో పరిహారం జమ చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ భూములకు సంబం ధించిన చెల్లింపులు తదితర సమస్యలు అడ్డంకిగా ఉండకూడదన్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్ప మని, ఈ సమస్యల పరిష్కారానికే రూ.5 వేల కోట్లు కేటాయించారని మంత్రి తె లిపారు. ఇంత పెద్ద మొత్తా న్ని ప్రభుత్వం సమకూర్చినప్పుడు ఆ నిధులు క్షేత్రస్థా యిలో బాధితులకు చేరేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. నిధులను కలెక్టర్ల పీడీ ఖాతా ల్లో జమ చేయడంతో ప్రభు త్వ బాధ్యత పూర్తయినట్లు కాదని, ఆ డబ్బు భూమి ఇచ్చిన రైతుకు, నిర్వాసిత కుటుంబానికి చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. మంజూరు నుంచి లబ్ధిదారుడి ఖాతాలో జమయ్యే వరకు మధ్యలో ఉన్న ప్రతి అనవసర పరిపాలనా అడ్డంకినీ తొలగించాలని స్పష్టం చేశారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్ తదితర అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ.2,782 కోట్లు విడుదల చేయగా, అందులో సుమారు రూ.566 కో ట్లు లబ్ధిదారులకు చేరినట్లు సమీక్షలో వెల్లడైంది. మరో రూ.989 కోట్లు చెల్లింపు దశలో ఉన్నాయని, జిల్లా స్థాయిలో అందుబాటులో ఉన్న రూ.199 కోట్లు పంపిణీ చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఈ లెక్కల ప్రకారం దాదా పు రూ.1,200 కోట్లను తక్షణమే లేదా స్వల్ప పరిపాలనా ప్రక్రియ పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని రైతులు, నిర్వాసితుల ఖాతాల్లోకి చేర్చడాన్ని అత్యవసర కార్యక్రమంగా చేపట్టాలని కలెక్టర్లు, నీటిపారుదల అధికారులను ఆదేశించారు. అదనంగా సుమారు రూ.455 కోట్లకు సం బంధించిన టోకెన్లు క్లియర్ అయి తదుపరి ప్రక్రియలో ఉన్నాయని సమీక్షలో వెల్లడైంది. నిధులు విడుదల కావడం ఒక దశ మాత్రమేనని, అవి వాస్తవంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడమే అసలు ఫలితమని మంత్రి అన్నారు. విడుదలైన నిధులకు, రైతులకు జరిగిన వాస్తవ చెల్లింపులకు మధ్య ఉన్న అంతరాన్ని ప్రతిరోజూ పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.

నిర్వాసితులకు పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. కలెక్టర్ల పీడీ ఖాతాల్లోకి డబ్బులు వచ్చిన తరువాతే భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టాలనే పద్ధతికి స్వస్తి పలకాలని స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియ, కన్సెంట్ అవార్డులు, అవార్డు నంబర్లు, టోకెన్ల జనరేషన్ వంటి ప్రక్రియలన్నింటినీ ముం దుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. అవార్డు నంబర్లు, టోకెన్ వివరాలు సిద్ధమైన వెంటనే అవసరమైన నిధుల విడుదల కోసం నీటిపారుదల శాఖ ఆర్థిక శాఖతో సమన్వయం చేస్తుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో భూసేకరణ కోసం ఇప్ప టికే జమ చేసిన నిధులను ఒకటి రెండు రోజుల్లోనే పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు వారం రోజుల సమయం కావాలన్న అధికారుల అభ్యర్థనను ఆయన అంగీకరించలేదు. నిధులు అందుబాటులో ఉండి, లబ్ధిదా రుల వివరాలు సిద్ధంగా ఉన్నప్పుడు పరిహారం చెల్లింపును వారం రోజులపాటు నిలిపివేయడానికి కారణం ఉండదని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలో మల్లన్నసాగర్ ఫీడర్ కెనాల్‌తో పాటు ఇతర పనులకు అవసరమైన సుమారు 180 ఎకరాల భూసేకరణకు సంబంధించిన కన్సెంట్ అవార్డులను మొత్తం ఆర్థిక ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.



# హైదరాబాద్‌లో ఆక్స్‌ఫర్డ్ రీసెర్చ్ సెంటర్లు

(మొదటి పేజీ తరువాయి)

గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఉన్న ప్రణాళికలను సీఎం వివరించారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం ప్రకారం విదేశీ విశ్వవిద్యాలయాలకు లభించే అవకాశాలు, తెలంగాణలో అందుబాటులో ఉన్న సానుకూల వాతావరణంపై సీఎంఓ సలహాదారు కేఆర్ రామకృష్ణారావు ఒక విస్తృత ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్లు సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి ఆసక్తి చూపారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు రావాల్సిందిగా ఆక్స్‌ఫర్డ్ ప్రతినిధులను సీఎం బృందం ఆహ్వానించింది. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ సోమర్‌విల్ కాలేజీని సందర్శించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అక్కడ చదువుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని 2002లో సోనియా గాంధీ బహూకరించిన ఇందిరమ్మ చిత్రపటాన్ని సీఎం తిలకించి నివాళులర్పించారు.

### క్రీడా మౌలిక సదుపాయాలపై జీఎంఆర్‌తో చర్చలు

తర్వాత జీఎంఆర్ గ్రూప్ పర్యవేక్షణలోని యుటిలిటా బౌల్ సమీకృత క్రీడా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంథితో కలిసి అక్కడ ఉన్న గోల్ఫ్ కోర్స్, హోటల్, క్రీడా వసతులను పరిశీలించారు. తెలంగాణలో ప్రపంచస్థాయి క్రీడా మౌలిక వసతుల కల్పనకు పెట్టుబడులు పెట్టాలని జీఎంఆర్ గ్రూప్‌ను రేవంత్‌రెడ్డి కోరారు. అనంతరం లండన్‌లోని ఎమిరేట్స్ స్టేడియంలో ఆర్సెనల్, కోవెంట్రీ జట్ల మధ్య జరిగే ఈపీఎల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

# ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మెరు పు ధర్నాకు దిగారు. అప్పటి వరకు తాను ఇక్కడి నుంచి కదలబోనని పట్టుపట్టారు. బాధితులు ఫిర్యాదు చేస్తే తీసుకోరా? ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయరు? న్యాయమంటే అమిత్‌షాకు భయమెందుకు? అని ఢిల్లీ పోలీసులను నిలదీశారు. పెల్లెట్‌గా యాలైన సాహిల్, అతని తల్లితో కలిసి నేరు గా పోలీస్ స్టేషన్‌కు ఆయన వచ్చారు. 'పై స్థాయి నుంచి ఆదేశాలు ఉన్నందున' ఎఫ్ఐఆర్ నమోదు చేయలేమని పోలీసు అధికారులు తనకు చెప్పారని ఆరోపించారు. హుల్ గాం ధీ మొదట లోచబ్‌తో కలిసి మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చే యాలని కోరారు. కానీ పోలీసులు సస్సేమి రా అనడంతో పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (న్యూఢిల్లీ జిల్లా) సచిన్ శర్మను కలిశారు. సచిన్‌శర్మతో జరిపిన చర్చలు ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, రాహుల్‌గాంధీ పోలీస్ స్టేషన్ (ఇక్కడే డీసీపీ కార్యాలయం కూడా ఉంది) వద్ద ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో లోచబ్, అతని తల్లితోపాటు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, అధిర్ రంజన్ చౌదరి, సల్మాన్ ఖుర్షీద్, జైరామ్ రమేష్, కాంగ్రెస్ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున అక్కడే బైఠాయించి ధర్నాకు దిగారు. అనేక నాటకీయ పరిణామాల తర్వాత చివరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మాత్రమే తాము కోరుతున్నాం. సాహిల్ ఇక్కడే ఉన్నా డు, అతని తల్లి కూడా అతనితో ఉంది. పైస్థా యి నుంచి ఆదేశాలు ఉన్నందున ఎఫ్ఐఆర్ నమోదు చేయలేమని పోలీసు అధికారులు చెబుతున్నారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదు అయ్యే వరకు, తాము ఇక్కడి నుంచి కదలబోము' అని స్పష్టం చేశారు. 'మా ఏకైక డి మాండ్ ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తు అధికారి పేరు తెలియజేయడం మాత్రమే. మే ము ఈ కుటుంబానికి న్యాయం మాత్రమే కోరుతున్నాం' అని అన్నారు. ఒక యువకుడిపై కాల్పులు జరపవచ్చని, కానీ 'అమిత్ షా ఆధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు బాధితుడికి న్యాయం చేయడం లేదని' ఆరోపించా రు. 'లోచబ్ కంటిలో మూడు పెల్లెట్లు కనిపించాయి. ఆసుపత్రి నివేదికలో ఈ విష యం స్పష్టంగా ఉంది. తాము పెల్లెట్ గన్‌ల ను ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు చెబుతున్నారు. కానీ ఇంకెవరు ప్రయోగించారు?' అని నిలదీశారు. ఆగస్టు 13 నుంచి లోచబ్ తల్లిని ఒక పోలీస్ స్టేషన్ నుంచి మ రొక స్టేషన్‌కు తిప్పుతున్నారు, కానీ ఇప్పటివరకు ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయ లేదని తెలిపారు. మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ ఒక చిన్న ప్లాస్టిక్ బాక్స్‌లో ఉన్న పెల్లెట్లను చూపుతూ.. "ఇవి ఆ బాధితుడి శరీరం నుంచి తీసిన పెల్లెట్లు. అతడి కంటిలో మూడు, శరీరంలో 200కి పైగా దూసుకెళ్లాయి" అని అన్నారు. ఎయిమ్స్, లేడీ హార్డింజ్ ఆసుపత్రి మెడికల్ రిపోర్టులను ఆధారంగా ఆయన చూపించారు. వి ద్యార్థుల నిరసన సమయంలో పెల్లెట్ గన్‌ల తో కాల్పుల ఆరోపణలపై పరిశీలనకు సు ప్రీంకోర్టు ఒక ఉన్నతాధికార నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులు తెలిపారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు అయ్యే వరకు కదలేది లేదని రా హుల్‌గాంధీ స్పష్టం చేశారు.

### అరాచకం.. తీవ్రమైన నేరం

శాంతియుత నిరసనపై జరిగిన 'అరాచకం' ఒక 'తీవ్రమైన నేరం' అని 'ఎక్స్'లో రాహుల్ గాంధీ పోస్ట్ చేశారు. 'సాహిల్‌పై జూలై 20న పోలీసులు పెల్లెట్ గన్‌తో దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సాహిల్ ఒక కంటి చూపును కోల్పోయే ప్ర మాదం ఉంది' అని అన్నారు. ఈ క్రూరత్వం పై హోంమంత్రి అమిత్‌షా విద్యార్థులకు ఎ టువంటి వివరణ ఇవ్వలేదు. అలాగే ప్రధాన మంత్రి కూడా వారికి క్షమాపణ చెప్పలే దు' అని మండిపడ్డారు. న్యాయం కోసం సాహిల్ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనుకు న్నా, దానికి కూడా అనుమతించడం లేద ని గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధం గా రాజ్యాంగం, రాజ్యాంగపరమైన హక్కు లు కాలరాయబడుతున్నాయి. 'అమిత్‌షా జీ, న్యాయం అంటే మీకు ఎందుకంత భ యం? ఈ భయం మీరు మీ నేరాన్ని అంగీకరిస్తున్నారా?' అని నిలదీశారు. లోచబ్‌కు, అతని లా బాధితులైన ప్రతి విద్యార్థికీ న్యా యం జరిగే వరకూ తాము అండగా ఉం టాం' అ ని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు.

అయితే రాహుల్ గాంధీ ధర్నాతో ఢిల్లీ పోలీసులు దిగొచ్చారు. పెల్లెట్‌గన్ అంశంపై కేసు నమోదు చేసేందుకు తొలుత ససేమిరా అన్నా, కాంగ్రెస్ అగ్రనేతల భారీ ధర్నాతో పోలీసులు ఎట్టకేలకు బాధితుడి నుంచి ఫిర్యాదును స్వీకరించి, ఎఫ్ఐఆర్ నమోద చేశారు. దీంతో రాహుల్‌గాంధీ ఆరు గంటలకు పైగా సాగిన తన ధర్నాను విరమిం చారు. ఇది న్యాయం దిశగా మొదటి అడుగు అని పేర్కొన్నారు. న్యాయం కోసం ప్రయత్నించేటప్పుడు దేశప్రజలు ఎలాంటి ఇబ్బం దులు పడతారో దీనిని బట్టి ఊహించవచ్చు అని తెలి పారు. హోంశాఖలోని ఉన్నతాధికారుల అనుమతి లభించిన తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదైందని రాహుల్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో ఆగస్టు సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

భేటీ వెనుక అసలు వ్యూహం ఏమిటి? పార్టీలో అంతర్గతంగా నడుస్తున్న లెక్కలేంటి? అనే అంశాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ పరిణామాలు పార్టీ అధిష్టానం దృష్టికి కూడా వెళ్లినట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి టార్గెటుగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం.

**తెరపైకి కొండా వివాదం :** మరోవైపు, వరంగల్ రాజకీయాల్లో దుమారం రేపిన కొండా సురేఖ కుటుంబ వ్యవహారం కాంగ్రెస్ అధిష్టానం వద్దకు చేరింది. మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. ఈ పరిణామాలపై ఏఐసీసీ తీవ్రంగా స్పందించినట్లు సమాచారం. పార్టీలో ఎవరికీ మినహాయింపు ఉండదని, క్రమ శిక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదంటూ అధిష్టానం గట్టి సంకేతాలు పంపినట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే లు సమావేశం అయి కొండా సురేఖ పై చర్యలు తీసుకువాల్సిందే నని తీర్మానిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానానికి ఏ మాత్రం పోతన లేదని అన్నారు.

**రేవంత్ ఎం చేస్తారో :** లండన్ పర్యటన ముగించుకుని ఆగస్టు 23న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఆయన రాకతోనే తెలంగాణ కాంగ్రెస్‌లో అసలు రాజకీయం మొదలుకానుందని విశ్లేషకులు భావిస్తున్నారు. వరుస భేటీలు, కీలక నాయకులపై చర్యలు లేదా దిద్దుబాటు చర్యలు ఉండే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. రాజగోపాల్ రెడ్డి రహస్య భేటీతో మొదలైన ఈ అలజడి.. రేవంత్ రిటర్న్ తర్వాత ఏలుతుందో, పార్టీలో ఎలాంటి సంచలన నిర్ణయాలకు దారితీస్తుందో వేచి చూడాలి!

# త్వరలో హోర్ముజ్‌పై పూర్తి నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాలు, బాధ్యతలు తీసుకుంటారనేది అస్పష్టంగా ఉందన్నారు. కాగా ఒకరోజు ముందు అమెరికా ఆర్థిక కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ ఇరాన్‌తో వ్యాపార లావాదేవీలు జరిపే దేశా లు, సంస్థలపై కఠిన ఆర్థిక చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ.. అమెరికా హెచ్చరికలకు భయపడ బోమన్నారు. ఇరాన్ ఎన్నో ఏళ్లుగా ఇలాంటి ఆంక్షలను ఎదుర్కొంటోందని చెప్పారు. చర్చలకు సిద్ధంగా లేనప్పుడు అమెరికా ఇలా ంటి ఆంక్షలను విధిస్తుందని ఆరోపించారు. కాగా అమెరికా ఆం క్షలపై నిపుణులు మా ట్లాడుతూ.. ఇరాన్‌పై ఆంక్షలతో ఆ దేశం లొంగే ఆస్కారం ఉండకపోగా ప్రపంచదేశా లు కూడా ఈ ఆంక్షలను భరించడం కష్టమవుతుందని, దీంతో ప్రపంచం ఆర్థికమాం ద్యం వైపు దారితీసే అవకాశం కూడా లేకపోలేదని ప్రకటించారు.

# అదనపు ఫీజు రీఫండ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే తిరిగి చెల్లించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావును కలిసి సమస్య వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల కోర్సు ఫీజును ఐదు వాయిదాల్లో చెల్లించాలని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ ఆర్సీ) నిర్దేశించినా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఐదేళ్లకు ఫీజును వసూలు చేస్తూ ఒక్కో విద్యార్థి కుటుంబంపై రూ.13 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు అదనపు భారం మోపాయని మండిపడ్డారు. టీఏఎఫ్ఆర్సీ నిబంధనలు, హైకోర్టు తీర్పులకు అనుగుణంగా అదనంగా వసూలు చేసిన ఫీజును వెంటనే వాపస్ చేయాలని టీఏఎఫ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డితో పాటు హైకోర్టు కూడా స్పష్టమైన తీర్పులిచ్చాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తక్షణమే జోక్యం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సీఎం విదేశీ పర్యటన అనుమతుల వ్యవహారంపై కాంగ్రెస్ అనవసర రాజకీయం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచం దర్‌రావు సూచించారు. సీఎం ప్రతినిధి బృందానికి పెట్టుబడుల, ఒప్పందాలకు సంబంధించిన సమావేశాలు నిర్వహి ంచుకునేందుకు కేంద్రం అనుమతులు ఇచ్చినప్పు డు రాద్ధాంతం చేయడం సరికాద న్నారు. ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ రాజకీయ క్లియరెన్స్ ఇవ్వకపోవడం వెనుక ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా ముఖ్యమంత్రులు లేదా మంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో ఆ పర్యటన అధికారిక ఆవశ్యకత, ఆహ్వానించిన సంస్థల నేపథ్యం, హాజరయ్యే వ్యక్తుల స్థా యి, అంతర్జాతీయ ప్రొటోకాల్, డిప్లొమాటిక్ అంశాలు, భద్రతా ఏర్పాట్లు, ఎఫ్‌సీఆ ర్‌ఏ నిబంధనలు తదితర కీలక అంశాలను క్షు ణ్ణంగా పరిశీలించిన తర్వాతే విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంటుందని వివరించా రు. యూపీఏ హయాంలో అసోం ముఖ్యమం త్రి తరుణ్ గొగోయ్ అమెరికా, ఇజ్రాయెల్ పర్యటనలను, నాటి జార్ఖండ్ సీఎం అర్జున్‌ముండా థాయిలాండ్ పర్యటనను కేంద్రం తిరస్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమెరికా వీసా రాకుండా కాంగ్రెస్ ఎంపీలు, నా యకులు కుట్రపూరితంగా లేఖలు రాశారని ఆరోపించారు.

# నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి కాలనీలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతు నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో ఇళ్లతో పాటు అవసరమైన మౌలిక వసతుల పనులను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. 160 ఇళ్ల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు వాటర్ డ్రెయిన్, సీవరేజ్ లైన్ల నిర్మాణానికి రూ.52.57 లక్షలు మంజూరు చేశామని , ఇందులో రూ.51.09 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. 360 ఇళ్ల ప్రాంతంలో ఇదే తరహా పనులకు రూ.99.25 లక్షలు మంజూరు చేసి రూ.88.48 లక్షలు ఖర్చు చేసినట్లు మంత్రి వివరించారు. 4,000 ఇళ్ల ఫేజ్-2 ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు, ఇన్‌స్పెక్షన్ చాంబర్లు, వాటర్ డ్రెయిన్లు, మెయిన్ డ్రెయిన్, అంతర్గత డ్రెయిన్ల నిర్మాణానికి రూ.11.30 కోట్ల మేర నిధులు మంజూరు కాగా, రూ.10.81 కోట్ల మేర ఖర్చు చేసినట్లు తెలిపారు. 4,000 ఇళ్ల ప్రాంతంలో విద్యుత్ లైన్లు, ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డుల ఏర్పాటుకు రూ.6.05 కోట్లు మంజూరు చేసి రూ.5.01 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 4,000 ఇళ్ల ప్రాంతంలో సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయిన్ల పనులకు రూ.5 కోట్లు మంజూరు చేసి రూ.4 కోట్లు పనులు పూర్తి చేసినట్లు వివరించారు. 4,520 ఇళ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పనులు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. కాలనీలో ఇప్పటికే పలు మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని, మిగిలిన అవసరాలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలో లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడారు. కాలనీలో రోడ్లు, సెల్ టవర్, తాగునీటి వసతులు, పాఠశాల, ఆసుపత్రి వంటి సౌకర్యాలు కల్పించాలని లబ్ధిదారులు మంత్రిని కోరారు. లబ్ధిదారులు తెలిపిన సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రోడ్లు, సెల్ టవర్, నీటి వసతులు, పాఠశాల, ఆసుపత్రి వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను మూడు నెలల్లోగా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

### అంగన్‌వాడీ కేంద్రంలో వసతులపై ఆరా

అనంతరం నూకపల్లి 2బీహెచ్‌కే కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల కు అక్షరాభ్యాసం చేశారు. పిల్లల సంఖ్య, వారికి అందుతున్న వసతులు, ఇంకా అవసరమైన సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వాతావరణం కల్పించేలా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

# బోడుప్పల్‌లో ట్రాఫిక్ భయం... బోనాల సందర్భంగా పరిస్థితి మరింత తీవ్రం!.





- బోడుప్పల్‌లో ట్రాఫిక్ హాహాకారం... బోనాలే మరింత భారం!.
- బోనాల సందడి... బోడుప్పల్‌లో ట్రాఫిక్ కష్టాలు రెట్టింపు!.
- ఇప్పటికే జామ్... బోనాలతో బోడుప్పల్ ట్రాఫిక్ కంట్రోల్ అవుతుందా?.
- ట్రాఫిక్‌తో అల్లాడుతున్న బోడుప్పల్... బోనాల వేళ మరింత గందరగోళం!.
- ఫ్లెక్సీల జంగిల్, వాహనాల జామ్... బోడుప్పల్‌లో పరిస్థితి క్లిష్టం!.

**మేడిపల్లి, ఆగస్టు 21 ( ప్రజాతీర్పు)**

బోడుప్పల్: ఇప్పటికే నిత్యం ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్న బోడుప్పల్ ప్రాంత ప్రజలకు బోనాల పండుగ మరింత ఇబ్బందులు తెచ్చే పరిస్థితి నెలకొంది. బోడుప్పల్ కమాన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు, అక్కడి నుంచి చిలుకనగర్ మరియు మల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారులపై ప్రతి రోజు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఇరుకైన రహదారులు, పెరుగుతున్న వాహన రద్దీ కారణంగా ఈ మార్గాలు ఎప్పుడూ బిజీగా ఉంటాయి. అయితే ఈ ఆదివారం (23వ తేదీ) జరగనున్న బోనాల పండుగ నేపథ్యంలో బోడుప్పల్ మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. వీధులన్నీ భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లతో నిండిపోవడంతో రోడ్లపై స్థలం మరింత తగ్గిపోయింది. దీంతో రాబోయే రెండు మూడు రోజుల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పండుగ రోజుల్లో భక్తుల రద్దీ, వాహనాల సంఖ్య పెరగడం వల్ల పూర్తిగా ట్రాఫిక్ స్థంభించే పరిస్థితులు తలెత్తవచ్చని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఈ రెండు రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులను ప్రత్యేకంగా నియమించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముందస్తు చర్యలు తీసుకోకపోతే, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా అత్యవసర సేవలకు కూడా అంతరాయం కలిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. బోనాల సందర్భంగా భక్తుల సౌకర్యం, ప్రజల రాకపోకలు సజావుగా ఉండేలా తక్షణమే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.



## సినారె కళా మందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- వేములవాడ పట్టణంలోని సినారె కళా మందిరంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 21**

వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం భవనం ఆవరణ, లోపల జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. సినారె కళామందిరం భవనం సుందరీకరణ, లైటింగ్, సీటింగ్, సౌండ్ సిస్టం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.



## వింధ్యా వ్యాలీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

### కుండల తయారీపై అవగాహన

**కరీంనగర్ టౌన్, ఆగస్టు (ప్రజా తీర్పు)**

జిల్లా కేంద్రంలోని వింధ్య వ్యాలీ పాఠశాల ఆరవ తరగతి విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటన చేశారు. పాఠ్యాంశాల బోధనలో భాగంగా ఈ విద్యార్థులు నగర శివారులోని ఆరెపల్లి గ్రామం కుమ్మరి వాడను సందర్శించి కుండలు తయారు చేసే విధానాన్ని తెలుసుకున్నారు. కుమ్మరి వృత్తి ప్రత్యేకతను వారు మట్టితో వివిధ వస్తువులు తయారు చేసే విధానాన్ని గురించి విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకుని అవగాహన కల్పించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా వారిలో పరిశీలన శక్తి, సృజనాత్మకత, వృత్తుల పట్ల గౌరవం పెంపొందుతుందన్నారు. ఇలాంటి పర్యటనలు విద్యార్థులకు పాఠ్యాంశాలను అనుభవపూర్వకంగా నేర్చుకునే అవకాశం కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు పాఠశాల విసి అండ్ ఎండి రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ బోరుకు మరమ్మతు చేయాలని అధికారులకు వినతి

**జుక్కల్, ఆగస్టు 21,(ప్రజా తీర్పు )**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ ఆరవ వార్డులో నీటి మోటార్ పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కౌన్సిలర్ సూచన అనంతరం మోటార్ మరమ్మతు చేస్తామని సిబ్బంది తెలిపినట్లు స్థానికులు పేర్కొన్నారు. మోటార్ వెంటనే మరమ్మతు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జుక్కల్ ఇన్చార్జి జాదవ్ ఈశ్వర్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ...మోటార్ లో సాంకేతిక సమస్య ఏర్పడటం వల్ల వీధిలోని ప్రజలందరికీ తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని. నిత్యం తాగునీటి కోసం మరియు నిత్యావసరాలకు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే మోటార్ మరమ్మతు చేసి నీటి సరఫరాను పునరుద్దారించాలని కోరారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ పై బీజేపీ నేతల వ్యాఖ్యల్లో డొల్లతనం

### రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 21 (ప్రజా తీర్పు)**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, కరీంనగర్ పర్యటనలో భాగంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా, డొల్లతనంగా ఉన్నాయని మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి విమర్శించారు. శుక్రవారం ఆయన కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు మారాలంటే విద్యే ఏకైక మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం 2,400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ కు కేటాయించి, అందులో 2,050 కోట్లు తక్షణమే విడుదల చేసిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో పడ్డాయని, అర్హత – అనర్హత, నిధుల దుర్వినియోగంపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకే రైతుబంధు తరహాలో విద్యార్థుల ఖాతాల్లోకే నేరుగా నిధులు జమ చేసే కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేయడం వల్ల విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ, విదేశీ అవకాశాలు దెబ్బతింటున్నాయని గుర్తించిన ప్రభుత్వం, ఫీజు బకాయిలున్నా పరీక్షలు ముగిసిన వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఎన్ టి ఏ వైఫల్యాలపై కేంద్రం సమాధానం చెప్పాలని, తెలంగాణలో శాంతియుత వాతావరణం ఉందని, రాజకీయ ఉనికి కోసం విద్యార్థులను వాడుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్, నాయకులు ఏం డి తాజ్, వెన్నం రజిత రెడ్డి, మాదాసు శ్రీనివాస్, చింతల్ కిషన్, కూడలి శ్రీధర్, అబ్దుల్ రెహమాన్, అమీర్, కుంభాల రాజు కుమార్, సామ్రాట్, బొమ్మ రాతి సాయి, తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ సంస్కృతిలో స్త్రీ దైవస్వరూపం

- శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు మోర రణధీర్
- శిశుమందిర్ లో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**( వకుళాభరణం భానుకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 21**

శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్, కరినగర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆచార్యులు, మాతృమూర్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భక్తి వాతావరణం నడుమ వరలక్ష్మీ అమ్మవారికి వేద బ్రాహ్మణులు అభిషేకశీ, ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబాల సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, పిల్లల విద్యాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో స్త్రీని కేవలం కుటుంబ సభ్యురాలిగా కాకుండా మాతృశక్తిగా, ఆదిశక్తిగా, దైవస్వరూపంగా గౌరవించే ఉన్నతమైన సంప్రదాయం ఉందని తెలిపారు. ఈ విలువలను బాల్యంలోనే పిల్లలలో పెంపొందించడం ద్వారా మహిళల పట్ల గౌరవం, కుటుంబ విలువలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. "ఆర్ఎస్ఎస్ "జన్మ శతాబ్ది స్ఫూర్తితో నిర్వహిస్తున్న "సప్తశక్తి సంగమం" కార్యక్రమాల ద్వారా నారీశక్తి చైతన్యం, మాతృశక్తి గౌరవం, భారతీయ సంస్కృతి విలువలను సమాజంలో మరింత బలంగా చాటే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. స్త్రీలోని వివిధ శక్తి స్వరూపాలను గుర్తించి, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణ కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ, కరీనగర్ జిల్లా అధ్యక్షులు బొడ్ల శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమం భక్తి, సంస్కృతి, మాతృశక్తి విద్యా విలువల సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. కార్యక్రమంలో అడ్వకేట్ బొడ్ల గీతారాణి, కమిటీ సభ్యురాలు అప్పిడి వకుళా దేవి, ఊత్కురు రజనీ శ్రీనివాస్, కార్యదర్శులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గీకురు కృష్ణవేణి, ఆచార్య, మాతాజీ బృందం, విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.


## పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా తేదీ **21-8-2026** రోజున శ్రీ ఎలుగేటి లావణ్య భర్త కృష్ణ నివాసం సిరిసిల్ల గారి నుండి తంగళ్లపల్లి గ్రామంలోని సర్వే నంబర్స్ **39,40,41/2** లోని ప్లాట్ నబీబర్ ఫీ-4, దీనికి హద్దులు పడమర ప్లాట్ నంబర్ ఫీ-3 పి ముత్యం రెడ్డి గారిది, ఉత్తరం 21 ఫిట్ల రోడ్, తూర్పు ప్లాట్ నంబర్ ఫీ-7 మహమ్మద్ హుస్సేన్ గారిది, దక్షిణం 21 ఫిట్ల రోడ్ గలది, నా క్లాయింట్ అయిన శ్రీ యేముల బుమేష్ తండ్రి వెంకట్ నర్సయ్య నివాసం సిరిసిల్ల గారు నేటి రోజున విక్రయ ఒప్పందం చేసుకుని కొంత నగదును భయానగా ఇచ్చియున్నారు కావున ఇట్టి ప్లాట్ పై ఎవరికైనా అభ్యన్తరాలు, ఆక్షేపనలు ఉంటే ఈ నోటీస్ వెలువడిన 15 రోజుల లోపు ఈ క్రింది చిరునామలో లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు, లేనిచో నా క్లాయింట్ విక్రయదారు నుండి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. తరువాత వచ్చిన అభ్యన్తరాలు చెల్లనేరావు.

ఇట్లు

**గుగ్గిల్ల నరేష్ గౌడ్**

అడ్వకేట్, సిరిసిల్ల

**Ph: 9550879121**


## 22ఏ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

- తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 21**



తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 22ఏ (నిషేధిత భూములు) జాబితా అక్రమాలు, అవకతవకలపై, వేలాది మంది రైతులు, భూ యజమానుల ఆస్తి హక్కులను కాలరాస్తున్న ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకొని, ఈ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బిజెపి శ్రేణులతో కలిసి ఉన్నత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన భారీ అవకతవకలను కేవలం పరిపాలనా తప్పిదంగా కాకుండా, ఒక వ్యవస్థీకృత కుట్రగా పరిగణించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఈ భారీ కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి కుటుంబ కంపెనీకి, ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి వేల కోట్ల విలువైన ప్రాపర్టీస్ బదిలీ అయిన ఉదంతంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలని తెలిపారు..ధరణి/భూభారతి పోర్టల్స్‌లో గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు జరిగిన మార్పులు, చేర్పులపై డిజిటల్ ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలన్నారు. కరీంనగర్ జిల్లాలోని 22ఏ భూముల వివరాలను మండలం, గ్రామం, సర్వే నంబర్ల వారీగా బహిర్గతం చేసి పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తప్పుగా నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు, పట్టా భూములను వెంటనే తొలగించి, బాధితులకు న్యాయం చేయడానికి ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం ఏర్పాటు చేయాలన్నారు రికార్డులను ఉద్దేశపూర్వకంగా మార్చిన అధికారులు, మధ్యవర్తుల పాత్రపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా బీజేపీ లేవనెత్తిన డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని , సమస్య పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టకపోతే రైతుల తరఫున పోరాటం ఉధృతం చేస్తామని సాయిని మల్లేశం ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి కార్పొరేటర్ ఏపిపి చంద్ర, ఎన్నం ప్రకాష్ సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు నాంపల్లి శ్రీనివాస్ అడిచర్ల రాజు ముత్యాల జగన్ రెడ్డి గుంజేటి శివ జగదీశ్వరాచారి వాసు సుధాకర్ పటేల్ కార్పొరేటర్ కెపి చంద్ర ఎన్నం ప్రకాష్ మండల, జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, అవదుర్తి శ్రీనివాస్ కుంట తిరుపతి కంది రాజిరెడ్డి చింతం శ్రీనివాస్ మడి షెట్టి సంతోష్ కచకాయల రాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 21.**



శుక్రవారం జిల్లాలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ క్యాంప్‌లో నూతనంగా మంజూరైన పలు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సి.సి.ఎల్.ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎం.డి. హౌసింగ్ గౌతం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో , మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్ల నిధులు, భీమారం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో,ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్ల నిధులు, మాల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 1.40 కోట్ల అంచనా వ్యయంతో, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 1.40 కోట్ల నిధులు మొత్తంగా ఆరు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ. 11.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనాలను నిర్మించడం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, సౌకర్యవంతంగా అందించేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అధికారులు మరియు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నూతన భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. కార్యాలయాల నిర్మాణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో పరిపాలనా సౌకర్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు ఎల్ .రమణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం , వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘనభట్ల దినేష్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, నరసింహ రావు, జీవాకర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగజ్యోతి, మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, రాయికల్ మున్సిపల్ చైర్మన్, ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

### కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్

**కోరుట్ల ఆగస్టు 21 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచన మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కలిసి వినతిపత్రం అందించారు. కోరుట్ల పట్టణంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉందని, పట్టణ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని ఆమె మంత్రిని కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు అవసరమని వివరించారు. వినతిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందనే నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు.




## నిత్యం కార్మికులతో ఉంటా ఏ కార్మికులకు అన్యాయం జరిగిన ఊరుకునే ప్రసక్తే లేదు!!..

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21,ప్రజా తీర్పు**

ఓ భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాదశవత్తు కరెంటు తీగలపై పడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికుడు బోరబండ నివాసి అతని పేరు ఇస్మాయిల్ గోకుల్ ప్లాట్స్ లో పనిచేస్తుండగా కరెంటు షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారు, ఈ విషయాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి, ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మికులు రవి దగ్గరికి వెళ్లి ఇస్మాయిల్ అనే కార్మికునికి భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అని తెలుపడం జరిగింది... వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన అతను చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ విజయ్ హాస్పిటల్ కి వెళ్లి ఇస్మాయిల్ నీ పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది... వెంటనే ఈ ప్రమాదం ఎలా జరిగిందని అక్కడున్న భవన నిర్మాణ కాంట్రాక్టర్ ని అదే విధంగా భవన నిర్మాణ ఓనర్ ఇద్దరితో మాట్లాడి వివరాలను తెలుసుకొని ఇస్మాయిల్ అనే కార్మికునికి న్యాయం చేయాలని కార్మిక నాయకుడు రవి మాట్లాడడం జరిగింది.. కాంట్రాక్టర్ ఆస్పత్రిలో ఖర్చులు ఇప్పటివరకు రెండు లక్షల 50 వేలు రూపాయలు కాంటాక్ట్ పెట్టడం జరిగింది, అదేవిధంగా ఇంటి యజమాని 1,80,000 రూపాయలు కార్మిక కుటుంబానికి ఇప్పించడం జరిగింది... మొత్తం హాస్పిటల్ ఖర్చులతో కలిపి నాలుగు లక్షల 30000/-వేల రూపాయలు ఇప్పటివరకు ఇప్పించడం జరిగింది... కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికుల పట్ల నేనెప్పుడూ వాళ్ళ వెన్నంటే ఉంటూ ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన సహించేది లేదు న్యాయం చేసేదాకా ఊరుకునేది లేదని ప్రతి ఒక్క కార్మికునికి నేను అండగా ఉంటానని భరోసా ఒక బాధ్యత రహితంగా కార్మికులకు మీడియా మిత్రుల ద్వారా తెలపడం జరిగింది... కార్మికుడు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ మార్గం పూర్తయ్యే వరకు గేట్ కొనసాగించాలి: అధికారులకు గ్రామస్థుల వినతి

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 21**

కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గేట్ నంబర్ 68ను మూసివేయవద్దని కోరుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు శుక్రవారం తాండూరు మండల తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. రైల్వే శాఖ గేట్ నంబర్ 68ను మూసివేసి, ప్రత్యామ్నాయంగా అండర్‌బ్రిడ్జి లేదా ఫ్లైఓవర్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం ఉందని గ్రామస్థులు తెలిపారు. అయితే భారీ వర్షాల సమయంలో మండలంలోని రెండు ప్రధాన వంతెనల వద్ద నీరు నిలిచిపోవడంతో మూడు మండలాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రేపల్లెవాడ వద్ద ఉన్న గేట్ నంబర్ 68 అనేక గ్రామాల ప్రజలకు కీలకమైన రహదారిగా ఉపయోగపడుతోందన్నారు. గేట్‌ను మూసివేస్తే అత్యవసర వైద్య సేవలకు వెళ్లే అంబులెన్సులు, విద్యార్థుల రవాణా బస్సులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మూడు మండలాల ప్రజల రాకపోకలు, వ్యవసాయ పనులు, వాణిజ్య కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు, నిత్యావసర సేవలపై కూడా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గేట్ నంబర్ 68ను కొనసాగించేలా సంబంధిత రైల్వే అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, ఎంపీడీవోలను కోరారు. ప్రత్యామ్నాయ మార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే వరకు గేట్‌ను మూసివేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దిబోయిన శంకర్, రాజీవ్‌నగర్ సర్పంచ్ మామిడాల లలిత రాజేశం, ఉపాధ్యక్షుడు షేక్ మోమిన్ అలీ, ప్రధాన కార్యదర్శి కట్కాల మల్లేష్, తాండూరు మండల యూత్ మాజీ అధ్యక్షుడు దేగ స్వామి, ఆకుల రజిని తదితరులతో పాటు కొత్తపల్లి, తాండూరు మండలాలకు చెందిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాండూరు మండల ఏఐవైఎఫ్ 3వ మహాసభలను విజయవంతం చేయండి

**( రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 21**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో ఆగస్టు 22న నిర్వహించనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తాండూర్ మండల 3వ మహాసభలను యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండ బానేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1959 నుంచి నేటి వరకు ఏఐవైఎఫ్ యువత సమస్యల పరిష్కారం కోసం అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రస్తుతం నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ష్యూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, నిరుద్యోగ భృతి హామీని కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువత సమస్యలపై భవిష్యత్‌లో చేపట్టాల్సిన దశలవారీ సమరశీల పోరాటాలపై మహాసభల్లో తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కొండ బానేష్ కోరారు.



## దుర్గాదేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

**కోరుట్ల, ఆగస్టు 21 (ప్రజాతీర్పు)**

పవిత్రమైన శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోరుట్ల పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో గల శ్రీ దుర్గాదేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పట్టణ పురోహితులు కపిల్ శర్మ ఆధ్వర్యంలో వ్రత కార్యక్రమాన్ని నిర్వహించి, మహిళలకు పూజా విధానాన్ని వివరించారు. ఆలయ నిర్వాహకులు కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం... ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 21**



టేకులపల్లి: టేకులపల్లి మండలంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజలు చేసిన మహిళలు. శ్రావణమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా జరిపించారు. మండలంలోని పలు ఆలయాలలో, గృహాలలో సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు.



## బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక సమర్పించిన రాసాల మంజుల

- వెంకటేష్ యాదవ్ దంపతులు

**మేడిపల్లి, ఆగస్టు 21. ( ప్రజాతీర్పు )**

బోడుప్పల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా బోడుప్పల్‌లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాసాల మంజుల--వెంకటేష్ యాదవ్ దంపతులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తమ మొక్కులు నెరవేర్చుకుంటూ అమ్మవారికి ముక్కుపుడక సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన దంపతులు ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, ఆలయ పూజారులు విధివిధానాలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించగా, ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా రాసాల మంజుల--వెంకటేష్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ, బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న అచంచల భక్తి, విశ్వాసంతోనే ఈ సమర్పణ చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మీత పృద్వీ యాదవ్, రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, రాసాల నర్సింగ్ రావు యాదవ్, రాసాల బాల మల్లేష్ యాదవ్, రాసాల శ్రీసైలం యాదవ్, రాసాల సత్యనారాయణ యాదవ్, రాసాల రమేష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు దేవరకొండ వీరాచారి, సామల జయేందర్ రెడ్డి, జనిగె బంగారు యాదవ్, జనిగె అంజనేయులు యాదవ్, కొండా రాంచందర్ యాదవ్, రాపోలు శంకరయ్య, మన్నె ప్రభాకర్ రెడ్డి, యర్రగుండ్ల సత్యమూర్తి యాదవ్, కొత్త కిరణ్ గౌడ్, శ్రీరాముల జ్ఞానేశ్వర్, పన్నాల జనార్ధన్ రెడ్డి తదితరులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఈత చెట్లతో కల్లుగీత కార్మికులకు అదనపు ఆదాయం

- గుల్లకోట సర్పంచ్ డా. మల్లేష్ గౌడ్
- గీత కార్మికులకు ఈత చెట్ల పంపిణీ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 21:**



ఈత చెట్ల ద్వారా కల్లు గీత కార్మికులకు అదనపు ఆదాయం సమకూరుతుందని ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామ సర్పంచ్ డా. గొల్లపెల్లి మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. గ్రామ కల్లుగీత కార్మికులకు తోడ్పాటునందించేందుకు గుల్లకోట నర్సరీ లో 2000 ఈత మొక్కలు పెంచి, ఈరోజు పంపిణీ చేసి గౌడ సంఘానికి చెందిన భూమిలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో నాటించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈత కల్లు తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని,కిడ్నీ రాళ్ళ సమస్య ఉన్నవారికి ఈత నీర తో ఉపశమనం లభిస్తుందని, ఈత మొక్కలు గ్రామంలో మొదటిసారిగా నాటించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజు,గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం,బిసగోని సత్యం,బిసగోని శ్రీను, గౌడ కులస్థులు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# 22ఏ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి..

## బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 21 (ప్రజా తీర్పు)**

తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 22ఏ (నిషేధిత భూములు) జాబితా అక్రమాలు, అవకతవకలపై, వేలాది మంది రైతులు, భూ యజమానుల ఆస్తి హక్కులను కాలరాస్తున్న ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకొని, ఈ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బిజెపి శ్రేణులతో కలిసి ఉన్నత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన భారీ అవకతవకలను కేవలం పరిపాలనా తప్పిదంగా కాకుండా, ఒక వ్యవస్థీకృత కుట్రగా పరిగణించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, సమస్య పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టకపోతే రైతుల తరపున పోరాటం ఉధృతం చేస్తామని సాయిని మల్లేశం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఖవ్వాలి కార్యక్రమాన్ని తిలకించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**జుక్కల్, ఆగస్టు 21,(ప్రజా తీర్పు )**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే జుక్కల్‌లో నిర్వహించిన హజ్రత్ సయ్యద్ బందగి పాషావలి (రహమతుల్లా) ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాపై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు అధిక దిగుబడులు ఇవ్వాలని, పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం శుక్రవారం తెల్లవారుజాము వరకు కొనసాగిన ఖవ్వాలి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తిలకించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బసవంత్ షెట్కార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అన్వరుల్లా, బీఆర్ఎస్ నాయకులు బోల్లి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్స్ కమిటీ సభ్యులు షేక్ జునైద్, మెహబూబ్ సాబ్‌లు ఫాతిహా ప్రసాదాన్ని అందజేశారు.

# ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మిషన్

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 21**



జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు "ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పంపిణీ పథకము" క్రింద ఆటోమేటిక్ కుట్టు మిషన్ లను 100 శాతం రాయితీతో అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ప్ట్రజూ:7/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులకు, అనాద మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెల్లరేషన్ కార్డు / ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రము కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయము గ్రామీణులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ వాసులకు 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 2023–24 సంవత్సరంలో బి.సి. ఓకేషనల్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కారని, పథకము మంజూరు కొరకు దరఖాస్తుదారులు డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత కుల, ఆదాయ, నివాసం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యా అర్హతలు, టైలరింగ్ శిక్షణ / అనుభవం తదితర ధృవీకరణ పత్రాలతో గ్రామీణులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఆన్లైన్ చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించనిచో ఆ ధరఖాస్తు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.

# త్రిద కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుంగతుర్తి రవి

**హైదరాబాద్, ఆగస్టు, 21 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిద కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిద కిచెన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి, ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. మేడిపల్లి ప్రాంతంలో కొత్త వ్యాపారాలు, సంస్థలు ప్రారంభం కావడం స్థానికంగా ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిద కిచెన్ నిర్వాహకులు,పవన్ గౌడ్, సోమయ్య,సాయిరాం గౌడ్,స్థానిక నాయకులు,వివిధ పార్టీ ల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# కలశ్ వందన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 21**



బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవితో కలిసి మాట్లాడారు. సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ 650 వ జయంతిని పురస్కరించుకొని బిజెపి ఎస్సీ మోర్చా దేశ వ్యాప్తంగా కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని అన్నారు. సంత్ రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గ దర్శకమని, కుల, వర్గ భేదాలకు అతీతంగా సమాజంలో ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. రవిదాస్ మహారాజ్ చూపిన సమరసత మార్గాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాశీలోని సంత్ రవిదాస్ మహారాజ్ జన్మ స్థలం సిర్ గోవర్ధనాపూర్ పవిత్ర క్షేత్రం నుంచి సేకరించిన మట్టితో పూజించిన పవిత్ర కలశాలను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించినట్లు తెలిపారు. తెలంగాణకు చేరిన పవిత్ర కలశాన్ని రాష్ట్రంలోని 33 జిల్లాలకు తీసుకెళ్లి, ప్రతి ప్రాంతానికి సంత్ రవిదాస్ మహారాజ్ సందేశాన్ని చేరవేసేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 23న హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తెలంగాణలోని 33 జిల్లాలకు పవిత్ర కలశాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు,బీజేపీ జాతీయ,రాష్ట్ర నాయకులు,పార్టీ పదాధికారులు,హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కలశ్ వందన్‌అభియాన్ ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి,మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, ఎస్సీ మోర్చా నాయకులు గోమాస కమల, చింతకింది లావణ్య,కల్లేపల్లి నవీన్, నర్సింగ్, రాము స్వామి,అనిల్, ప్రసన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# చాయ్‌తో ఆత్మీయ పలకరింపు...

- ప్రజల నోట ఒకే మాట -- మళ్లీ కేసీఆర్ రావాలి
- తొలి జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 21.**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. గ్రామంలోని సమస్యలు, ప్రజల పరిస్థితులు, అభివృద్ధి అంశాలపై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, స్థానికులతో జరిగిన ఆత్మీయ సంభాషణలో రాజకీయాలపై చర్చ వచ్చినప్పుడు పలువురి నోట ఒకే అభిప్రాయం వినిపించిందని దావ వసంత సురేష్ తెలిపారు. "మళ్లీ కేసీఆర్ రావాలి... కేసీఆర్ పాలనను మరోసారి చూడాలి" అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, రైతులు, పేదలు, మహిళలు, వృద్ధులు తదితర వర్గాలకు అందిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. "ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు నాయకుల గురించి ప్రజలే చెప్పే మాటే అసలైన తీర్పుకు సంకేతం. అల్లీపూర్‌లో చాయ్ తాగుతూ ప్రజలతో ముచ్చటిస్తుంటే... వారి మాటల్లో మళ్లీ కేసీఆర్ రావాలనే ఆకాంక్ష స్పష్టంగా వినిపించింది. ఇది ఒక్క గ్రామం మాట కాదు... యాపత్ తెలంగాణ ప్రజల మనసులో ఉన్న భావనకు ఇది ప్రతిబింబం" అని దావ వసంత సురేష్ అన్నారు. చాయ్ కప్పులో చర్చ మొదలైంది... ప్రజల నోట మాట బయటకొచ్చింది..."మళ్లీ కేసీఆర్ రావాలి!" అని అన్నారు.



# ఖానాపురం మండల కేంద్రంలో ముమ్మరంగా మోరీల నిర్మాణ పనులు

- సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో పనుల పరిశీలన

**నర్సంపేట టౌన్ ఆగస్టు 21 ప్రజాతీర్పు**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఖానాపూర్ గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సర్పంచ్ లిదాసరి రమేష్ ఆధ్వర్యంలో ముందస్తుగా మోరీల ఏర్పాటు పనులు చేపట్టారు. గ్రామంలోని పలు బజారులో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతంలో జె సి బి. సహాయంతో నేడు మోరీల ఏర్పాటు పనులను ప్రారంభించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు కల్వర్టు పైపులు వేస్తున్నారు. ఈ పనుల వల్ల రోడ్లపై నీరు నిలవడం, దోమల బెడద, రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, అజహర్, కామిశెట్టి లక్ష్మీ సుధీర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏక్ పెడ్ మా కే నామ్" నినాదంతో విజ్ డమ్ హై స్కూల్ లో వృక్షారోపణ కార్యక్రమం

## ఎన్సిసి 10(౧) బెటాలియన్ , వరంగల్ వారి ఆదేశాల మేరకు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 21 ప్రజా తీర్పు ప్రతినిధి**

విజ్ డమ్ హై స్కూల్ లో "ఏక్ పెడ్ మా కే నామ్" నినాదంతో వృక్షారోపణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్సిసి క్యాడేట్ల తో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్ విద్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ప్రతీ విద్యార్థి తమ ఇంటి పరిసరాల్లో, ఖాలీస్థలాల్లో వివిధ రకాల మొక్కలను విరివిగా నాటాలని, తద్వారా వర్షాభావ పరిస్థితులను అరికట్ట వచ్చని, స్వచ్ఛమైన గాలిని భవిష్యత్తరాలకు అందించగలమని, తద్వారా ప్రశాంత జీవనాన్ని గడపవచ్చు అని వారు తెలిపారు. మొక్కలు లేని మానవ జీవనం అంధకారమని ఎన్సిసి క్యాడట్ లకు మరియు విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ ౘ ప్రిన్సిపాల్ జావేద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, అకాడమిక్ ఇన్‌చార్జ్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ఇన్చార్జి హారిక, ఏఎన్ఓ ౘ సెకండ్ ఆఫీసర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు వీరభద్రయ్య , రవీందర్, రఘుపతి రెడ్డి , శివరాజ్, రాము, స్వామి, ఎన్సిసి క్యాడట్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.



# గుండ చంద్రమ్మకు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఘన నివాళులు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 21 ప్రజా తీర్పు**

నెక్కొండ, ఆగస్టు 21: నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ యువ నాయకుడు, వార్డు సభ్యుడు కారకాల అఖిల్ అమ్మమ్మ గుండ చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి పీఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు దండు చిరంజీవి ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సాధబోయిన రాజు ద్వారా చంద్రమ్మ మృతి విషయం తెలుసుకున్న దండు చిరంజీవి ముదిరాజ్ సూరిపల్లికి చేరుకుని ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులబంధువులంతా ఐక్యంగా ఉంటూ, ఆపదలో ఒకరికొకరు అండగా నిలవాలని ఆయన అన్నారు. కులానికి చెందిన ప్రతి ఒక్కరూ సమానమేనని, ఐక్యతను చాటుతూ పరస్పరం సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు పిట్టల శ్రీధర్, సింగరపు సురేష్,పిట్టల సతీష్ ముదిరాజ్, లింగగిరి కుల పెద్దలు తాడెం రామచంద్రు, సాధబోయిన అశోక్ ముదిరాజ్, సాధబోయిన రాజు, తాడెం ప్రభాకర్, మేడం కుమార్, కారకాల అఖిల్, రణదీప్, రాములు ముదిరాజ్, మేక అనిల్, కుమ్మరికుంట్ల రాంబాబు, సాంబయ్య, మేక సాంబయ్య కుక్కల రాజు తాడెం మహేష్, కార్తీక్, శివ, సతీష్ మెడబోయిన ఉదయ్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన కులబంధువులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపండి.. ఎస్పీ రోహిత్ రాజు ఆదేశం

- అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ.. సిబ్బందికి కీలక సూచనలు

**అశ్వారావుపేట ,ఆగస్టు 21(ప్రజా తీర్పు )**



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ స్వాగతం పలకగా, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి, స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ సత్వర న్యాయం అందించాలని, ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పేకాట, కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ దొంగతనం కేసులను సత్వరమే పరిష్కరించి, నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తు రికవరీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఈ–సాక్ష్య, నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, డయల్ 112 ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండి తక్షణ సహాయం అందించాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్సైలు యయాతి రాజు, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్వో





## డాక్టర్ నరేందర్ రాథోడ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 21**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా సందర్శించి వైద్యులకు వైద్య సిబ్బందికి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అదేవిధంగా శుక్రవారం దొనబండ గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా దోమల నిర్మూలనకు చేపట్టే వలసిన చర్యల పైన ఫ్రైడే డ్రైడ్ పాటించడం జరిగినది అదేవిధంగా ఉపకేంద్రములోని వైద్య సిబ్బందితో అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరాలు పైబడిన వారందరి వివరములను నమోదు చేయడము పరీక్షలు చేయడము అదేవిధంగా సమయానికి మందులు అందజేయడం ఎన్సిడి ఆన్లైన్ పోర్టర్ నమోదు చేయడం అదేవిధంగా ప్రతి ఆశ ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాలలో వైద్య ఆరోగ్య సేవలను అందించాలని ఇంటింటికి తిరిగి అవగాహన కలిగించాలని ముఖ్యంగా వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు కీటక జనిత వ్యాధులు నీటి ద్వారా వచ్చే వ్యాధులను రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను,తెలియజేయాలని ఆదేశించినారు అదేవిధంగా ప్రతి ఉపకేంద్రం పరిధిలో డెంగ్యూ మలేరియా సికిల్ సెల్ ఇంకా కిట్టు నన్ని అందుబాటులో ఉంచుకోవాలని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో సందర్శించి మంటగధులను పరిశీలించడము మంట సామాగ్రిని పరిశీలించడము మరియు పిల్లలకు ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన కలిగించాలని ఆదేశించినారు ముఖ్యంగా ఉపకేంద్రముల సిబ్బంది అందుబాటులో ఉండాలని వారివారి ఉపకేంద్రములలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించినారు సమయపాలన పాటిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధులు అంగన్వాడీ సిబ్బంది టీచర్లతో సమన్వయం చేసుకుంటూ గ్రామపంచాయతీ సెక్రెటరీ సర్పంచుల సహకారంతో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి ముఖ్యంగా అసంక్రమణ వ్యాధులు బిపి షుగర్ కు తొందరగా గుర్తించడము మందులు అందజేయడం మరియు ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచడం చేయాలి ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా దొనబండ గ్రామంలో చర్యలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాజీపూర్ను సందర్శించి అందిస్తున్న వైద్య సేవలను ఆరోగ్య సేవలను అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది తో పరిశీలన చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్,ఆరోగ్య సిబ్బంది వైద్యులు డాక్టర్ సుధాకర్, పద్మ,మరియు ఆశ ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది వెంకట సాయి,పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన చేపట్టడం జరిగినది



# ఏండ్లనాటి చీకటికి తెర.. 14వ వార్డులో విద్యుత్ వెలుగులు!

- సమస్యల పరిష్కారంలో దూసుకెళ్తున్న కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి.

**అశ్వారావుపేట, ఆగస్టు 21,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట మున్సిపాలిటీ 14వ వార్డులో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. వార్డులో విరిగి శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో వైస్ చైర్మన్ జూపల్లి రమేశ్ బాబు, 14వ వార్డు కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి తక్షణమే స్పందించారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో వార్డు ప్రజల చిరకాల సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. అంతేకాకుండా వర్షాకాలంలో వార్డులో నీరు నిలిచిపోయి ప్రజలు నరకయాతన పడుతున్న సమస్యపై కూడా వారు దృష్టి సారించారు. ఇరిగేషన్ శాఖ ఏఈ కిషోర్ తో వైస్ చైర్మన్ జూపల్లి రమేశ్ బాబు మాట్లాడి త్వరలోనే కల్వర్టు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దొంటికుంట చెరువుకు అనుసంధానంగా ఉన్న లింక్ కాలువల ద్వారా డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన నాటి నుంచి డా. భూక్యా ఉదయ జ్యోతి వార్డు సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వార్డు ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకే తమ ప్రాధాన్యత అని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మిండా హరిబాబు, మోర్ల వెంకన్న బాబు, శ్రీను, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేడిపల్లిలో ఘనంగా త్రిదా కిచెన్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న చామకూర మల్లారెడ్డి.

**మేడిపల్లి, ఆగస్టు 21. ( ప్రజాతీర్పు )**

మేడిపల్లి:మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో నూతనంగా ప్రారంభమైన త్రిదా కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నాయకుడు చామకూర మల్లారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి కిచెన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రారంభోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.ముఖ్య అతిథి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుతం యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. త్రిదా కిచెన్ వంటి వ్యాపారాలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, మంచి నాణ్యతతో ఆహారాన్ని అందిస్తాయని అన్నారు. ఇలాంటి సంస్థలు అభివృద్ధి చెందాలని, యజమానులు కస్టమర్ల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.అలాగే, పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ శ్యామల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త లక్ష్మీ రవి గౌడ్, త్రిద కిచెన్ నిర్వాహకులు,పవన్ గౌడ్, సోమయ్య,సాయిరాం గౌడ్,స్థానిక నాయకులు,వివిధ పార్టీ ల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.స్థానిక నాయకులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.త్రిదా కిచెన్ ప్రారంభంతో మేడిపల్లి ప్రాంతంలో మరొక నాణ్యమైన ఫుడ్ సెంటర్ అందుబాటులోకి వచ్చిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మోక్షం ఎప్పుడు?

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 21.**

ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల సొంతింటి కల మాత్రం మూడు దశాబ్దాలుగా నెరవేరడం లేదు. ఏళ్ల తరబడి హామీలు, సర్వేలు, ప్రతిపాదనలు జరుగుతున్నా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు మాత్రం కార్యరూపం దాల్చకపోవడంపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) నాయకులు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రిని కలిసిన జర్నలిస్టు నాయకులు మూడు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జగిత్యాల పట్టణంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ తదితర మీడియా సంస్థల్లో సుమారు 200 మంది జర్నలిస్టులు పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ధరూర్ క్యాంపు, నరసింగాపూర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేసి జర్నలిస్టులకు స్థలాలు కేటాయిస్తామని చెప్పినా ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని వివరించారు.

### హామీలకు ఇక చెల్లుచీటి?

ఇళ్ల స్థలాల కోసం గతంలో జర్నలిస్టులు ఉద్యమాలు చేసిన విషయాన్ని నాయకులు మంత్రికి గుర్తుచేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల



సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మూడు దశాబ్దాలుగా సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమని, ఇకపై హామీలకే పరిమితం కాకుండా స్థలాల కేటాయింపునకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

ఇళ్ల స్థలాలతో పాటు జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం సామాజిక బాధ్యతగా చూడాలని కోరారు.

### మంత్రి సానుకూల స్పందన

జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జగిత్యాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై నివేదిక సిద్ధం చేసి వెంటనే తనకు పంపాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ను ఆదేశించారు. త్వరలోనే సమస్యను పరిష్కరించి జగిత్యాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా గతంలో మంత్రికి వినతిపత్రం సమర్పించారు. శాసనమండలి సభ్యుడు ఎల్. రమణ సైతం ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని మంత్రిని కోరారు.

### మాటలు కాదు.. పట్టాలు కావాలి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నది కొత్త డిమాండ్ కాదని, దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న న్యాయమైన హక్కు అని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల సర్వేలు పూర్తయిన తర్వాత కూడా పట్టాలు ఎందుకు ఇవ్వలేదన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. మంత్రి ఇచ్చిన తాజా హామీతో ఆశలు చిగురించినా, ఈసారి హామీ కార్యరూపం దాల్చి జర్నలిస్టుల చేతుల్లో పట్టాలు పడే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల పబ్లిదారుల ముఖాముఖి

కార్యక్రమాల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్రావు, కోశాధికారి శ్రీనివాసరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎన్. జయపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సీనియర్ పాత్రికేయులు ద్యావర సంజీవరాజు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు శ్రీశైలందూడం, సహాయ కార్యదర్శి అనంతుల కాంతారావు, రాగం రమేశ్, గంగాధర్, కృష్ణకుమార్, రమేష్, నరేందర్రావు తదితరులు ఉన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 21**

ఇల్లందు: 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ ఏరియా అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, వారికి దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో విద్యాభ్యాసానికి తొలి అడుగు అంగన్వాడి కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందని, చిన్న వయసులోనే విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అజ్మీర సక్కుబాయి, ఆశా వర్కర్ చెడుపాక కరుణ, స్థానిక కాంగ్రెస్ నాయకురాలు కొల్లపురి ఝాన్సీ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నేడే అశ్వారావుపేట రణరంగం..!

- హలో విద్యార్థులారా చలో అశ్వారావుపేట
- తాటి పిలుపు
- జీవో 97 బ్రహ్మాస్త్రం కాదు.. విద్యార్థుల పాలిట మరణ శాసనం

**అశ్వారావుపేట, ఆగస్టు 21(ప్రజా తీర్పు ):**



పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల జీవో 97ను తక్షణమే చించి చెత్తబుట్టలో వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నిప్పులు చెరిగారు. ఇది జీవో కాదు.. వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్పై ప్రభుత్వం ప్రయోగించిన విషపు బాణమని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు జీవో 97పై బీఆర్ఎస్ యుద్ధం ప్రకటించిందని స్పష్టం చేశారు. రేపు ఆగస్టు 22న అశ్వారావుపేట నియోజకవర్గం రణరంగం కానుంది. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో భారీ నిరసనలకు పిలుపునిచ్చారు. రేపటి ఆందోళనతో నియోజకవర్గం అట్టుడికిపోవాలని, అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెత్తాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం నిరసన కాదు.. విద్యార్థి లోకం ఆత్మగౌరవ పోరాటమని, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు తమ భవిష్యత్ కోసం బయటకు రావాలని పిడికిలి బిగించి పిలుపునిచ్చారు. తాటి పిలుపు అంటేనే నియోజకవర్గంలో ప్రభంజనం. శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ రేపటి నిరసనల్లో బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జీవో 97 రద్దు అయ్యేవరకు పోరాటం ఆపేది లేదని శపథం చేయాలని కోరారు.

# వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ...

- వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 21**



కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వేములవాడ రూరల్ కి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వేములవాడ రూరల్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ, రౌడీ ల పై నిఘా, ట్రబుల్ మంగర్స్ ల పై నిఘా, గంజాయి పై ప్రత్యేక టీమ్ తో నిఘా పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటం జరుగుతుంది అని , ఫిర్యాదు లపై సత్వర చర్యలు తీసుకోవటం జరిగింది అని, అసంఘిక కార్యకలాపాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయి అని, చట్ట పరిధి దాటకుండా ఉండాలి అని ప్రజలకు సూచించారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )ఆగస్టు 21**

ఇల్లంతకుంట సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజును, ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రాజు.రమేష్ ను గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడసంఘ భవనంలో శుక్రవారం శాలువాతో సన్మానించి. ఈ సందర్భంగా సంఘ సభ్యులను ఉద్దేశించి మామిడి రాజు మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ గౌడ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇల్లంతకుంట శ్రీ రేణుక ఎల్లమ్మ వద్ద కమాన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన గీతా కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, కోశాధికారి ముంజ భాస్కర్, వార్డు సభ్యుడు అంతటి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్ గౌడ్ , బండారి రాజు, బండారి దేవయ్య, ముంజ భూపతి, కొయ్యడ లింగయ్య, బండారి సత్తయ్య, వెంకటేశం ,అంతటి సత్యం, అంతటి శ్రీనివాస్, పంజాల రాములు, సతీష్, సల్లూరి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు... తహసీల్దార్ ఉత్తర్వులు..

**– అయినా కూడా... గౌడ సంఘం భూమి మ్యుటేషన్‌పై అభ్యంతరం..**

**రామడుగు, ఆగస్టు21 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని షానగర్ గ్రామ పరిధిలో గౌడ సంఘానికి సంబంధించిన భూమి మ్యుటేషన్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సంఘం పేరున భూమిని మ్యుటేషన్ చేయడానికి సంబంధించి కొంతమంది వ్యక్తులు రెవెన్యూ అధికారుల వద్ద అభ్యంతరం తెలుపుతూ ఫిర్యాదు చేసినట్లు గౌడ సంఘం ప్రతినిధుల దృష్టికి వచ్చింది. దీంతో తమ భూమి మ్యుటేషన్ ప్రక్రియపై వచ్చిన ఫిర్యాదు మరియు అభ్యంతర పత్రం ప్రతిని అందజేయాలని కోరుతూ రామడుగు తహసీల్దార్‌కు గౌడ సంఘం తరపున వినతి సమర్పించారు.

## సంఘం ప్రతినిధుల ప్రకారం..

ఫిర్యాదు చేసిన వ్యక్తులు ఎవరు, ఏ తేదీన ఫిర్యాదు చేశారు, అందులో ఏ అంశాలను పేర్కొన్నారు అనే వివరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత ఫిర్యాదు, అభ్యంతర పత్రం ధ్రువీకరించిన ప్రతిని అందజేయాలని అధికారులను కోరారు.

## 2018లోనే మ్యుటేషన్‌కు ఉత్తర్వులు ఇదిలా ఉండగా...

అందుబాటులో ఉన్న పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం షానగర్ గ్రామంలోని సర్వే నంబర్ 99కు సంబంధించి 2018లో అప్పటి తహసీల్దార్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు పత్రాల్లో ఉంది. కరీంనగర్ జిల్లా మున్సిఫ్ కోర్టులోని ఓ.ఎస్. నెం.52/1966లో 16-02-1971న వెలువడిన డిక్రీతో పాటు, 11-03-2004న నమోదైన డాక్యుమెంట్ నంబర్లు 2669/2004, 2670/2004లను అమలు చేయాలని కోరుతూ కల్లు గీత కార్మికుల సహకార సంఘం అధ్యక్షుడు రెవెన్యూ అధికారులను ఆశ్రయించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సర్వే నంబర్ 99లోని భూమికి సంబంధించి పాత రికార్డులను పరిశీలించిన అనంతరం, 99ఏ లో 6.36 ఎకరాలు పొన్నం రామలక్ష్మి పేరున, 99/దీలో 6.36 ఎకరాలు సిలివేరు సుదర్శన్‌రావు పేరున పట్టాదారులుగా ఉన్నట్లు అప్పటి రికార్డుల పరిశీలనలో తేలినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం ఫారం 8 నోటీసు జారీ చేసి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై ప్రదర్శించినప్పటికీ ఎలాంటి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు అందలేదని కూడా అందులో నమోదైంది.

## కోర్టు డిక్రీ, రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారంగా ఉత్తర్వులు

సంబంధిత కోర్టు డిక్రీ, రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లను పరిగణనలోకి తీసుకుని సర్వే నంబర్ 99/ఎ, 99/బి లోని భూమిని రామడుగు కల్లు గీత కార్మికుల సహకార సంఘం అధ్యక్షుడి పేరున రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయాలని 01.10.2018న అప్పటి తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పత్రాల్లో ఉంది. సంబంధిత మార్పులను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి అనుగుణ్యతను నివేదించాలని షానగర్ గ్రామ రెవెన్యూ అధికారిని ఆదేశించినట్లు కూడా అందులో ఉంది. అయితే ప్రస్తుతం సంఘం పేరున మ్యుటేషన్‌కు సంబంధించి అభ్యంతరం లేదా ఫిర్యాదు వచ్చినట్లు సమాచారం రావడంతో, ఆ ఫిర్యాదులో అసలు ఏమి పేర్కొన్నారనే అంశంపై సంఘం ప్రతినిధులు వివరాలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పాత కోర్టు డిక్రీలు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు, 2018 నాటి తహసీల్దార్ ఉత్తర్వులు, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను పరిశీలించిన తర్వాతే పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఫిర్యాదు ప్రతిని అందజేసిన అనంతరం అందులోని అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గోనెపల్లి రాజయ్య, ఉపాధ్యక్షులు అనుపురం రాజయ్య, సభ్యులు తిరుపతి మనోజు, శ్రీకాంత్, శంకర్, వీరయ్య, లక్ష్మణ్, మల్లేష్, కార్తీక్, లచ్చయ్య, కొమురయ్య, ఎల్లయ్య తదితరులున్నారు.

# గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21 (ప్రజా తీర్పు)**





సుజాతనగర్: గొర్రెల మేకల పెంపకదారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు సుజాతనగర్‌లోని చింతలపూడి సత్యం భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా కొండబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కాట్రాల తిరుపతిరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జంగిలి వెంకటరత్నం, మల్లెబోయిన లింగయ్య, నక్కనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులుగా మంచాల సారయ్య, బోల్లి సత్యనారాయణ, పాండవుల రామనాథం, తూమ్మ వెంకన్నలను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా జూనూమాల నాగేష్, గాలి రామారావు, కుమ్మరికుంట్ల సాంబ, రాసబంటి కోటేశ్వరరావు, రాసబంటి సాంబయ్య, తెల్లమేకల వెంకటేశ్వర్లు, మద్రి మల్లికార్జునరావు, చేతుల పరమయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు మాట్లాడుతూ, గొర్రెల మేకల పెంపకదారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని అన్నారు. అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ఏర్పడిన సంఘం గత 30 ఏళ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గొర్రెల కాపరుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ప్రత్యేకంగా గొర్రెల మేత భూముల సమస్య, గొర్రెలకు షెడ్లు, పెంపకదారులకు గొర్రెల పంపిణీ వంటి సమస్యల పరిష్కారం కోసం కాసాని ఐలయ్య చేసిన పోరాటాలను ఆయన గుర్తుచేశారు. 2006లో కాసాని ఐలయ్య చేపట్టిన సైకిల్ యాత్ర ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 44 మండలాల్లో పర్యటించి గొర్రెల కాపరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. గొర్రెల కాపరుల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే గత ప్రభుత్వం రాష్ట్రంలోని గొర్రెల కాపరులకు గొర్రెల పంపిణీ చేపట్టిందని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా సంఘం ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల మేతతో పాటు పశువుల మేత సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. అమరజీవి కాసాని ఐలయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, గొర్రెల మేకల పెంపకదారుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ ఐక్యంగా పనిచేస్తుందని కాట్రాల తిరుపతిరావు అన్నారు.



# గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా ఎదగాలి

- గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కరీంనగర్ జిల్లా యూనియన్ చైర్మన్ భాషవేణి మల్లేశం యాదవ్

**హుస్నాబాద్ ఆగస్టు 21 రవీందర్ ప్రజా తీర్పు**

గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా ఎదగాలని కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అన్నారు. చిగురుమామిడి మండల ప్రాథమిక గొర్రెల పెంపకందారుల గ్రామ సహకార సంఘాల మండల అధ్యక్షుల సమావేశం జిల్లా యూనియన్ డైరెక్టర్ ముక్కెర సదానందం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం యాదవ్ మాట్లాడుతూ... యాదవ, కురుమ గొర్రెల కాపరుల కుటుంబాలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా యూనియన్ నూతన పాలకవర్గం ఏర్పాటైన అనంతరం మండలాల వారీగా పర్యటిస్తూ గొర్రెల పెంపకందారుల సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. చిగురుమామిడి మండలంలోని సహకార సంఘాల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధిత మంత్రులతో సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో గొర్రెలకు నట్టల నివారణ మందుల కోసం మంత్రులతో మాట్లాడి మందులు అందేలా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో జిల్లా సహకార సంఘాల ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్లు అగిత రవీందర్, కాల్వ సురేష్ యాదవ్, చౌటపల్లి రంజిత్ యాదవ్, జిల్లెల్ల పరశురాములు యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, బండి మల్లయ్య యాదవ్, సందవేణి ప్రసాద్ యాదవ్, కత్తుల రమేష్ యాదవ్, మండల గొల్లకురుమ యాదవ సంఘం ఉపాధ్యక్షుడు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య యాదవ్ కురుమ, డైరెక్టర్లు కాశవేణి ఓదేలు, చౌదరి మనోజ్ కుమార్, కాశవేణి రాజు, పోతనవేణి అనిల్, ముక్కెర మహేశ్వరి, చౌదరి లావణ్య, లంబాడిపల్లె సంపత్ యాదవ్, ముల్కనూర్ మరి రాజా యాదవ్, నవాబ్ పేట్ నరసన్న యాదవ్, కొండాపూర్ కొండయ్య యాదవ్, రామంచ సంపత్ యాదవ్, ఇందుర్తి బైరెడ్డిపల్లి అనిల్ యాదవ్, సీతారాంపూర్ శ్రీనివాస్ యాదవ్, రేకొండ రవి కురుమతో పాటు వివిధ గ్రామాల సహకార సంఘాల అధ్యక్షులు, గొల్లకురుమ యాదవ సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.




# పోలీసుల కుతవేటు దూరంలో దొంగతనం

- నగదు, బంగారం అపహరణ...!
- మండలంలో వరస చోరీలతో ఆందోళన చెందుతున్న మండల ప్రజలు



**హుస్నాబాద్ ఆగస్ట్ 21 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురు మామిడి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలోనే దొంగతనం జరగడం గమనార్హం చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బాధితుడు సురం ప్రతాపరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండడం చేత, ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి దాదాపుగా పది రోజులు వెళ్లగా, శుక్రవారం ఉదయం ఇంటి తలుపులు తీసి ఉన్నట్లు గమనించిన పొరుగింటి వారు ప్రతాపరెడ్డికి సమాచారం ఇవ్వగా, ఆయన ఇంటికి చేరుకుని చూడగా ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీమ్ రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. సుమారు 3 తులాల బంగారం, 5 తులాల వెండి వస్తువులతో పాటు రూ.12 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవలే సుందరగిరి గ్రామంలోవ రెండిళ్లలో చోరీ జరగడం, మండల కేంద్రంలో చోరి జరగడంతో, మరియు మండలంలో వరస చోరీలతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నరు. పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# నాజీతండగ్రామపంచాయతీలో ఎంపీడీఓ, ఎంపీఓ ఆకస్మిక తనిఖీ

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- ఎంపీడీవోఅద్వైతలి

**నర్సంపేట రూరల్, ఖానాపూర్,ఆగస్టు 21, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఖానాపురం మండల పరిధిలోని నాజీతండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిపాలన మరియు అభివృద్ధి పనులను ఖానాపూర్ ఎంపీడీఓ వి. అద్వైత, ఎంపీఓ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ జ్యోతితో కలిసి అధికారులు గ్రామంలోని పలు వార్డులు, తండాలను పరిశీలించారు.

## కార్యదర్శికి మెమో జారీ

తనిఖీ సమయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో పాటు,బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు గాను ఆయనకు మెమో జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు అసంతృప్తికరంగా ఉండటంపై అధికారులు అసహనం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు వద్ద పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిరోజూ డ్రైనేజీలను శుభ్రం చేయాలన (పారిశుద్ధ్య సిబ్బంది)కి స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, తడి-పొడి చెత్త వేరుచేసే షెడ్‌ను సందర్శించారు. నర్సరీలో మొక్కల సంరక్షణకు నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థానిక ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రజలు, సిబ్బంది భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందుర్తి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి...

**ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొట్ల కార్తీక్.**

**చిగురుమామిడి ఆగస్టు 21 రవీందర్ ప్రజాతీర్పు**

ఇందుర్తి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నిధుల దుర్వినియోగం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొట్ల కార్తీక్ అన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ ఉప సర్పంచ్ అనిల్ ను శుక్రవారం ఇందుర్తిలో అధ్యక్షుడు కార్తీక్,రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి మనోధైర్యాన్ని కలిగించారు.ఇందుర్తి గ్రామ పంచాయతీలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్,పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో విచారణ చేపట్టి సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ నిధుల మంజూరు విషయంలో ఉప సర్పంచ్ అనిల్ ను సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి ఒత్తిడికి గురి చేస్తూ అధిక నిధుల మంజూరు బిల్లులపై సంతకాలు చేయిస్తున్నారని,నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించిన ఉప సర్పంచ్ అనిల్ ను గ్రామ పాలక కార్యవర్గంతో ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం,అధిక బిల్లుల చెల్లింపులు వంటికి ఆధారాలు ఉన్నాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి విచారణ చేయించాలని కోరారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అనిల్ కు ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉప సర్పంచులు రాష్ట్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020